21

## ఆత్మ నివసించు గృహము ...

# గృహములో సాధు స్వభావం (సాత్వికము)

## (గలతీయులకు 5:22, 23)

ఆత్మ ఫలము యొక్క ఎనిమిదవ లక్షణము NASBలో "సాధు తత్వము" గాను మరియు KJVలో "సాత్వికము" గాను పిలువబడింది. ఇది ఎట్లు తల్లిదండ్రులను ప్రభావితము చేయునో తెలియజేస్తూ మనము ప్రత్యేకముగా దీనిని గృహానికి అన్వయింపచేద్దాము.

ప్రజలు తల్లిదండ్రులుగా తమ భాద్యతకు వివిధ విధానాలలో ప్రతిస్పందిస్తుంటారు. కొందరు తమ పిల్లలను గాయపరిస్తే, మరికొందరు తమ పిల్లలను నిర్లక్ష్యపరుస్తారు. క్రైస్తవులైన తల్లిదండ్రులు తమ పిల్లలను సంరక్షించాలి మరియు వారిని సరియైన విధానములోనే ఆదరిస్తారు, వారు తమ పిల్లలు మంచివారుగాను, విశ్వాసులైన క్రైస్తవులుగా పెరగాలని కోరుకుంటారు. ఏది ఏమైనప్పటికీ, తల్లిదండ్రులుగా ఉండుట అంత సులువైనదికాదు. తమ పిల్లలు మంచి క్రైస్తవులు కావాలని కోరుకునే తల్లిదండ్రులు తమ పిల్లలను ఆ రీతిగా పెంచే ఆ లక్ష్యాన్ని ఎలా సాధించగలరు? తమ పిల్లలు తప్పుచేసినప్పుడు తల్లిదండ్రులు ఎలా స్పందించాలి? మనము "సాధుత్వము" యొక్క గుణలక్షణములను కలిగియున్నట్ట యితే, ఈ ప్రశ్నను సరియైన విధముగా ఎదుర్కొనుటకు మనము మేలైన రీతిలో సిద్ధపరచబడుదుము.

### "సాధుత్వము" లేదా "సాత్వికము" యొక్క స్వభావమేమిటి?

**నిర్వచనము**

"సాధుత్వము" కొరకైన గ్రీకు పదము *prautes*.[1] *Young's Analytical Concordance to the Bible* ప్రకారము ఇది నూతన నిబంధనలో ఏదో ఒక రూపములో 16 సార్లు కనిపిస్తుంది; మరియు ప్రతిసారి కూడా KJVలో "సాత్వికత" లేదా "సాత్వికము"గా తర్జుమా చేయబడింది.[2] NASB దీనిని ఒకసారి "సాత్వికము"గాను (2 కొరింథీయులకు 10:1), మరొకసారి "అణకువ" గాను (యాకోబు 1:21), మరొకసారి "పరిగణలోనికి తీసుకొనుట"గాను (తీతు 3:2), మరి 13 సార్లు "సాధువైన" లేదా "సాధుత్వముగా"[3] తర్జుమా చేసియున్నది. ఇంకా చాలా ఆధునిక తర్జుమాలు (LB; NEB; NRSV; NIV) గలతీయులకు 5:23లో "సాధుత్వము" అని కలిగియున్నది.

గ్రీకు భాష యొక్క అధికారముల ప్రకారము *prautes* అనేది తర్జుమా చేయడానికి కష్టమైనది. బహుశ "సాత్వికము" అనేది మనము గుర్తించుకొనవలసిన పదమై యుండవచ్చు. ఏది ఏమైనప్పటికి William Barclay చెప్పిన ప్రకారము, సాత్వికము అనే పదములో వాస్తవముగా దాని అర్థానికి "సరిపడని వెన్నెముక, మరియు జీవములేని తత్వము, బలహీనము మరియు సత్తువలేమి" అనే అభిప్రాయాలను కలిగియున్నాయి.[4] "సాత్వికము" అనేది నేటి

ప్రపంచములో తరుచూ "బలహీనతలో" సరిసమానము చేయబడింది, కానీ ఆ పదము ఇక్కడ ఉపయోగించిన విధానము చూస్తే అది ఎక్కడ కూడ బలహీనత అనే భావమును ఇచ్చుట లేదు. "సాధుతత్వము" అనేది యోగ్యమైన పదమైనప్పటికి, అది పూర్తిగా సరియైన పదము కాదు. ఎందుకనగా ఇది *prautes* అనే పదము యొక్క నిర్వచనములో కొంతభాగాన్ని మాత్రమే ఆవరించగలదు. గ్రీకు ప్రాపంచిక రచనలో ఈ పదము ఇంకొక విధానములో ఉపయోగించబడినట్లు Barclay చెప్పాడు:

> ... ఈ పదము వ్యక్తుల లేదా వస్తువుల శాంతి స్వభావముగల – ప్రవర్తన యొక్క సాధుత్వమును, ప్రత్యేకముగా ప్రజలు వ్యవహరించులాగున తమలో ఈ స్వభావమును కలిగియున్న సందర్భాలకు ... ఏ వివాధనములోనైన ఉండవలసిన సరియైన వైఖరి మరియు వాతావరణము [తిట్టుటకు వ్యతిరేఖము] ... విషయాలను చాలా తేలికగా అనుకొనుటకు [సొక్రటీస్ తన మరణాన్ని కూడ శాంతముతో స్వీకరించినట్లు] ... మచ్చిక చేసుకొన్న మరియు క్రమశిక్షణను అంగీకరించుటను నేర్చుకొనిన జంతువులకును ... [మరియు] "సాధుత్వము మరియు బలము రెండూ కలసియున్న వ్యక్తిత్వాలకు ఉపయోగించబడింది."[5]

## పద ప్రయోగం యొక్క సందర్భము

నూతన నిబంధనలో *prautes* యొక్క ఉపయోగాన్ని పరీక్షించుట ద్వారా వాస్తవముగా ఆ పదము ఏమి సూచిస్తుందో అర్థము చేసుకొనుటకు సహాయపడును. *Prautes* అనేది దీనత్వము మరియు అణకువలో కూడా సంబంధము కలిగిన గుణము (ఎఫెసీయులకు 4:2; కొలొస్సయులకు 3:12). "నేను సాత్వికుడను దీనమనస్సుగలవాడను" అని యేసు అన్నాడు (మత్తయి 11:29; KJV; "నేను సాధువైనవాడను మరియు విధేయుడను"; NASB). ఈ కోణములో చూస్తే, సాధువైన లేదా సాత్వికుడు అనే పదాలు గర్వము మరియు పొగురుకు వ్యతిరేకమైనవి. *Prautes* లేదా సాధువైన అనేది 1 కొరింథీయులకు 4:21లో పౌలు, "మీరేది కోరుకొనుచున్నారు? బెత్తముతో నేను మీ యొద్దకు రావలెనా? ప్రేమతోను సాత్వికమైన మనస్సుతోను రావలెనా?" అని వ్రాసిన చోటుగల కఠినమైన తీర్పుతో వ్యత్యాసముగా చూపబడింది. అదేవిధముగా, ఇది యుద్ధము చేయాలి లేదా గొడవపడాలి అనే ఆత్మగల వారికి విరుద్ధముగా ఉన్నది. సువార్తికలు "జగడమాడక" తమ వ్యతిరేకతలను "సాత్వికమైన మనస్సుతో శిక్షించవలెను" అని చెప్పబడ్డారు (2 తిమోతి 2:24, 25; తీతు 3:2 చూడు).

## యేసు క్రీస్తులో ఈ పదం మాదిరిగా ప్రదర్శించబడింది

*Prautes* అనే పదమును అర్థము చేసుకొనుటకైన ఇంకొక మార్గము, యేసు "సాత్వికుడును లేదా దీనుడని" చెప్పబడియుండుట (మత్తయి 11:28–30; చూడు 21:5; 2 కొరింథీయులకు 10:1). యేసు ఎట్లు ఈ లక్షణమును తమలో వ్యక్తపరిచాడు? ఆయన బలహీనుడు కాదు, ఆయన అలా ఉంటే దేవాలయములో వ్యాపారులను, వర్తకము చేయువారిని అక్కడనుండి తరిమేవాడు కాదేమో, ఆయన పిరికివాడుకాడు, ఆయన పిరికివాడైయుంటే తననూ సిలువవేయటానికి అధుపులోనికి తీసుకోవడానికి వచ్చిన గుంపు కాదు. ఎదురుగా నిలుచునేవాడు. ఆయన సాత్వికుడును, దీనమనస్సుగలవాడైననూ, కొన్నిసార్లు ఆయన కోపోద్రేకుడయ్యాడు. అపొస్తలులు చిన్న పిల్లలను తన దగ్గరకు రానివ్వకుండా అటంక

పరుస్తున్న సందర్భములో యేసు కోపపడ్డాడు (మార్కు 10:14). యేసు యొక్క వ్యక్తిత్వము బలము *మరియు* సాత్వికముతోను తెలియజేయబడింది! ఆయన కోపపడాలనుకున్నప్పుడు కోపపడ్డాడు; మరియు ఆయన కోపపడవలసిన అవసరము లేనప్పుడు కోపపడకుండా ఉండగలిగాడు.[6]

**ఆధారములు కూడబెట్టబడ్డాయి: బలము లేక శక్తి స్వాధీనములో ఉంచబడుట**

*Prautes* అనే పదమునకు బలహీనత లేదా మందము గాని ఎటువంటి సంబంధము లేదని ఆధారము సూచించుచున్నది. బహుశ ఆగి – "శక్తి లేదా బలము ఆధీనములో ఉంచుకొనుట" అని అనుకొనుట బహుశ – మేలైన ఆలోచనైయుండవచ్చు. W. E. Vine ఈ క్రింది విధముగా అన్నాడు,

> కాబట్టి, ప్రభుచే బయలుపరచబడ్డ మరియు విశ్వాసులచే మెచ్చుకొనబడిన సాత్వికము శక్తి యొక్క ఫలమని స్పష్టముగా అర్థము చేసుకొనబడవలెను. ఒక మనుష్యుడు తనకు తాను సహాయం చేసుకొనలేడు కాబట్టి అతడు సాత్వికముగాను ఉన్నాడనేది సర్వసాధారణముగా ఊహించబడునది, కానీ ప్రభువు సాత్వికుడైయున్నాడు ఎందుకనగా – ఆయన ఆజ్ఞాపించగా లోబడే అశాంతమైన దేవుని యొక్క మూలములను కలిగియున్నాడు.[7]

Barclay సాత్వికము యొక్క స్థితిని చక్కగా వర్ణించాడు:

> మనము *prautēs*ను కలిగియున్నప్పుడు సమస్త ప్రజలను మంచితనముతో ఆదరిస్తాము. అనగా ఎటువంటి వైరము లేకుండ గద్దించగలము; ద్వేషము లేకుండా తిరస్కరించగలము. సత్యమును కోపములేకుండా ఎదుర్కొనగలము, కోపపడుదుము గాని పాపము చేయకుందుము. అలాగే సాధుత్వము కలిగియుందుము గాని బలహీనులమైయుండము.[8]

## ఎట్లు ఈ లక్షణమును గృహమునకు అన్వయించవచ్చు?

వాస్తవానికి సహజముగా, సాత్వికము యొక్క లక్షణము ప్రతి క్రైస్తవుని యొక్క జీవితములో కనపడవలెను. యేసు ధన్యులను దీవించాడు (మత్తయి 5:5; యాకోబు 3:13; 1 పేతురు 3:4 చూడు).

గృహము విషయములో, సాత్వికమనేది తల్లిదండ్రులకు అన్వయించవచ్చు. క్రైస్తవులైన తల్లిదండ్రులు ఎటువంటి తీరు లేదా వైఖరిని వ్యక్తపరచవలసిన వారైయున్నారు? అదేమనగా, *prautes* యొక్క తీరును, సాత్వికమును, లేదా సాధువైన దీనమనస్సుగల వైఖరిని వ్యక్తపరచవలసినవారైయున్నారు. మనము ఈ లక్షణమును తల్లిదండ్రుల యొక్క బాధ్యత లేదా కర్తవ్యమునకు అన్వయించవచ్చు. ఎందుకనగా, *ఈ పదము తరచూ నాయకులకు* – అనగా ఉదాహరణకు, యేసు మరియు మోషేకు అన్వయించబడింది. తల్లిదండ్రులనేవారు నాయకులైయున్నారు. కాబట్టి మనము ఈ పదమును బాగుగా వారికి అన్వయింపజేయవచ్చు. *"సాధుత్వము" అనేది తరచూ తల్లిదండ్రులు కలిగియున్న అనేక పనులకు లేదా బాధ్యతలకు కూడా అన్వయించబడింది.* అలాగే ఇది తప్పిపోయిన ఒక సహోదరుని రక్షించడానికి వెళ్ళుచున్నప్పుడు కలిగియుండవలసిన సరియైన వైఖరికి ఉపయోగించబడింది (గలతీయులకు 6:1), అలాగే ఇట్టి లక్షణముతో మనము హితమడుగు ప్రతివానిని ఎదుర్కొనవలెను (1 పేతురు 3:15), మరియు అలాగే ఒక సువార్తికుడు వ్యతిరేకులను లేదా సాతానుచే

చెరపట్ట బడినవారిని సరిచేయుటకు ఒక సువార్తికుడు ఉపయోగించవలసిన లక్షణము (2 తిమోతి 2:24, 25). తల్లిదండ్రులైనవారు తమ పిల్లలను సరిచేయవలసినవారైయున్నారు కాబట్టి, ఇది వారి పనికి సరిపడు విధముగా అన్వయించు పదము.

ఒకవేళ తల్లిదండ్రులు సాధుత్వము యొక్క లక్షణమును కలిగియున్నట్టయితే, వారు తమ పిల్లలతో వ్యవహరించేటప్పుడు అది ఎట్లు వ్యక్తపరచబడును?

**సాధువైన బలము (లేదా శక్తి)**

మొదటిగా, ఒక తల్లి లేదా తండ్రి తన సాధువైన శక్తిని వ్యక్తపరచగలడు, నేను "సాధువైన శక్తి" అనే పదము విన్నప్పుడు తన చిన్న కూతురుతో ఆడుకొను నా అల్లుడు ఒకరు గుర్తుకొస్తారు. అయన ఒక కుర్చీ పై కూర్చొని, అతడు ఆమె చేతులు పట్టుకొనగా ఆమె మొదటిగా తన కాళ్ళపైకి ఎక్కుతుంది, తరువాత పొట్టపైకి, తరువాత తన ఛాతి పైకి – ఒక శిఖరాన్ని అదిరోహించేవాడిలా ఆ పై ఆమె – అతని తలపై ఎక్కేంతవరకు ఎగబాకుతుంది. తరువాత తాను తన నోటితో ఊదినట్లు నటిస్తాడు, వెంటనే ఆమె తిరిగి క్షేమముగా క్రిందకు దిగేంతవరకు ఊపుతూ ఆమెను క్షేమముగా క్రిందకు దింపి, నవ్వుతూ తిరిగి మరలా ఒకసారి అలాచేయమని బ్రతిమలాడినట్లు నటిస్తాడు.

తరువాత నా ఇంకొక అల్లుడు తను ఆరు వారాల కొడుకుకి స్నానముచేయుంచుట జ్ఞాపకము వచ్చింది. ఆ ఆరు అడుగుల, నాలుగు అంగులాల రెండువందల పౌండ్ల మనిషి 10 పౌండ్ల మగపిల్లవాన్ని ఒక నర్సులా తన చేతితో జాగ్రత్తగా కోమలముగా పట్టుకొను దృశ్యము. ఇంకా నా కళ్ళలో కనిపిస్తుటుంది. ఆయన ఆ బాబును దృఢముగా పట్టుకున్నాడు కాని ఎంతో కోమలముగా సాధువుగా పట్టుకొని, అతనితో చిన్నగా ప్రేమగా, మాట్లాడుతూ సబ్బును రాసి మరియు నీళ్ళు పోసి పూర్తిగా అలిసిపోయేంతవరకు కడిగేవాడు. ఆ పిల్లవాడు గలగలమని సంతోషిస్తూ, నవ్వుతూ, తన స్నానము యొక్క ప్రతి నిమిషాన్ని ఆనందించాడు, అంతేగాక "నా తండ్రి నన్ను జాగ్రత్తగా చూసుకొనుచున్నాడు కాబట్టి నేను క్షేమమని నాకు తెలుసు" అన్నట్లుగా ఆనందించేవాడు.

పౌలు పరిశుద్ధాత్ముని ప్రేరణతో తండ్రులకు "తండ్రులారా, మీ పిల్లలకు కోపము రేపక ప్రభువుయొక్క శిక్షలోను బోధలోను వారిని పెంచుడి" (ఎఫెసీయులకు 6:4) అని చెప్పినప్పుడు, ఆయన "శక్తితో" పాటు (క్రమ శిక్షణ, దండించుట) "సాత్వికము" వంటివి కూడ ఉండాలని కోరుకొనుచున్నాడు (వారికి కోపము వచ్చునట్లు వారిని రేప కూడదు). పౌలు తాను "స్తన్యమిచ్చు తల్లి తన స్వంత బిడ్డలను గౌరవించినట్టుగా" వారి మధ్య సాధువైయున్నట్లుగాను తల్లి తన బిడ్డల యెడల ఉన్నట్టుగాను థెస్సలొనీకయులకు చెప్పాడు (1 థెస్సలొనీకయులకు 2:7, 11). పౌలు ఈ థెస్సలొనీకయుల పట్ల తల్లి తన బిడ్డలను సంరక్షించు రీతిగా మరియు తన పిల్లలకు బుద్ధి చెప్పినట్లు వారి పట్ల వ్యవహరించాడు. తల్లిదండ్రులు పై రెండు విధానాలలో తమ పిల్లల పట్ల వ్యవహరించవలెను. వారిని పోషించి సంరక్షించవలెను. అదేవిధముగా, వారికి బుద్ధిచెప్పుచూ వారిని ప్రోత్సహించవలెను. పిల్లలు తమ తల్లిదండ్రుల యొక్క బలము అనగా, శారీరిక బలము కాదు కానీ, వ్యక్తిత్వము, ఉద్దేశము లేదా వారి యొక్క ఆలోచన. పిల్లల మనస్సులో ఎటువంటి సందేహము ఉండరాదు. అదే విధముగా, తల్లిదండ్రుల యొక్క సాధుత్వము, ప్రేమలోను, అణకువతలోను దయా మరియు

కరుణలలో వ్యక్తపరచబడు దాని విషయమై సందేహం పిల్లలలో ఉండరాదు. సాధుత్వమును గూర్చి కూడ తమ మనస్సులలో ఎటువంటి సందేహమును కలిగియుండరాదు.

### ఆధీనములో ఉన్న బలము

రెండవదిగా, ఒక తండ్రి లేదా తల్లి తన బలమును ఆధీనములో ఉంచుకొనుచూ తన సాధుత్వమును వ్యక్తపరచవచ్చు. అడవి జంతువైన గుఱ్ఱము కళ్లెమువేసి ఎలాగునయితే అధుపుచేయవబడుతుందో, ఆ రీతిగా సాత్వికముగానున్న తల్లి లేదా తండ్రి సాధారణముగా తమలో ఉన్న శక్తి మరియు బలమును అధుపులో ఉంచుకొనుట నేర్చుకొనవలెను. బైబిల్‌లో దేవునిచే (ఎఫెసీయులకు 6:1–4లో, ఉదాహరణగా) పిల్లలపై తల్లిదండ్రులకు ఇవ్వబడిన అధికారము జాగ్రత్తగా, మరియు అధీనములో ఉన్న స్థితిలో ప్రయోగించవలెను. తల్లిదండ్రులు పిల్లలపై తమకు గల అధికారమును స్వార్థపూరితముగా, కఠినముగా, కారణములేకుండా ప్రయోగించాలని కోరుకొనలేదు.

ఆధీనము లేదా అదుపులో ఉంచబడిన బలమునకు ఉదాహరణ లారీలు – చాలా వేగముగా వెళ్ళకుండా వాటి యొక్క వేగాన్ని నియంత్రించడానికి వాటిలో ఉంచబడే ఒక యంత్ర పరికరమైన “గవర్నర్” – ఒక విధముగా దేవుడు తల్లిదండ్రులకు పిల్లలపై గల అధికారమునకు మీ పిల్లలకు కోపము రేపకండి అని చెప్పినప్పుడు ఆ అధికారమునకు ఒక పరిధిని, తల్లిదండ్రుల యొక్క బలముకై నిరోధకమును అనగా ఒక “గవర్నర్”ను ఏర్పాటు చేసియున్నాడు. వేరొక మాటలలో చెప్పాలంటే, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అన్యాయముగా వ్యవహరించరాదు. తమ పిల్లలపై తమకు గల అధికారము అనవసరమైన విధానములో ప్రయోగించరాదు; తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అధికముగా – అధికారమును చూపువారును, కఠినముగా, కౄరమైన వారిగా ఉండరాదు.

గృహములో తల్లిదండ్రుల బల ప్రయోగము దేవుని వాక్యముచే నియంత్రించ వలసినదైయుంది. ఈ వాస్తవము తల్లిదండ్రులు తమ విశేషాధికారమును న్యాయముగా, మరియు ధర్మముగాను, సహజముగా దయతో ఉపయోగించేలా కోరబడినది.

### యోగ్యమైన కోపము

మూడవదిగా, తల్లిదండ్రులు యోగ్యమైన లేదా సరియైన విధముగా కోపమును వ్యక్త పరచవచ్చు. అరిస్టాటిల్ వివరణ ప్రకారము *prautes* అనేది “మంచి స్వభావమును” కలిగియుండుట, “మధ్యస్థ స్థితి”లో ఉండుట అనగా, అధిక స్థితికి మరియు మరీ తక్కువ స్థితికి గల మధ్యస్థ స్థితిలో కోపపడుట. సాత్వికమైన మనుష్యుడనగా, “సరియైన విషయముపై, సరియైన ప్రజలతో, కోపపడువాడును, అంతేకాక, ఆయన కోపపడాలనుకొనునప్పుడు, కోపపడవలసినవాడై, తాను కోపముగా ఉండాలనుకునేంత సేపు కోపముగా ఉండును … ; మంచి స్వభావముగల మనుష్యుడు ప్రతీకారము తీర్చుకొనేవాడు కాదు కానీ ప్రతిదానిని త్రోసిపుచ్చువాడు.”[9]

“కోపము” అనునది క్రైస్తవులైన తల్లిదండ్రుల జీవితములో కనపడు స్వభావము అనుట క్రొత్తగా కనిపిస్తుందా? మనము కోపమనునది బుద్ధిలేని క్రైస్తవులలో ఉండునన్నట్లుగా ఆలోచించుటకు అలవాటు పడ్డాము, మనము కోపపడినప్పుడు నిజముగా మనము

దోషులముగా భావించవలసినవారైయున్నాము.

ఏది ఏమైనప్పటికి, కోపమనేది ఎల్లప్పుడు తప్పని బైబిల్ చెప్పుటలేదు. మన గొప్ప మాదిరియైన, యేసు, కొన్ని సార్లు కోపపడినను – ఆయన పాపము చేయలేదు. ఆయన సాత్వికుడును దీనమనస్సుగలవాడైనప్పటికి, దీనమనస్సు మరియు సాత్వికుడిగా యున్నను, ఆయన కోపగించుకొనెను అన్న విషయమును కాదనలేదు. ఎఫెసీయులకు 4:26 యిలా అంటుంది, "కోపపడుడి గాని పాపము చేయకుడి; సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు" అని చెప్పుచున్నది. పాపము చేయకుండా కోపపడుట సాధ్యము కాబట్టి, *కోపముగా ఉండుట లేదా కోపముతో* – వ్యవహరించుట అన్ని వేళళా పాపము కాదు.

కాబట్టి, తల్లిదండ్రులు యోగ్యమైన కోపమును వ్యక్తపరచుటలో జాగ్రత్త వహించవలసినవారైయున్నారు. అసలు "యోగ్యమైన లేదా సరియైన కోపమనగానేమి"? ఇది కనీసము మూడు గుణలక్షణాలను కలిగియుంది.

*యోగ్యమైన (సరియైన) కోపము నిజమైన ముఖ్యమైన వాటి విషయములలో కోపగించుకొనును. గొప్ప నియమాలు,* ప్రాముఖ్యమైన అంశాలు గల వాటిలో, అనగా ఉదాహరణకు, పిల్లలను తనకు దూరముగా ఉంచి ఆటంకపరచుట, లేదా దేవాలయమును దుర్వినియోగము చేయుటకు సంబంధించిన సందర్భాలలో యేసు కోపపడెను. అదేవిధముగా, మన యొక్క కోపపూరితమైన ప్రతి చర్యలద్వారా, పిల్లలు కొన్ని విషయాలు మిగిలిన వాటికంటే కూడా తీవ్రమైనవని చూడవలసినవారైయున్నారు. ఒక పాత్రను పగలకొట్టుట లేదా ఏదైనా పానియమును నేలపై కుమ్మరించుట వంటివి మనకు చిరాకును పుట్టించవచ్చు, కానీ ఇవి మిగిలిన సంగతులకంటే అంత ప్రాముఖ్యమైనవి కావు. అటువంటి చిన్న సంఘటనల విషయములో మనము కోపపడాలా? లేదు.

ఏది ప్రాముఖ్యమైనది? అబద్ధము ఆడరాదని, దొంగతనము చేయరాదని బోధించుట! స్వార్థ గుణము, మొండి పట్టు పట్టుటను అశుద్ధత్వము, అసభ్యత మరియు హింస మొదలగువాటిని విడిచి పెట్టునట్లు వారికి సహాయపడుతుండవలెను. హాస్యము కొరకు లేదా మరిదేనికొరకు ఇతరులను ఎప్పుడూ గాయపరచకుండునట్లుగా వారికి శిక్షణ ఇవ్వవలెను. ఇవన్ని కూడ గొప్ప పర్యవసానములు కలిగించును. దేవుడు, ఆయన వాక్యం మరియు సంఘములనేవి ప్రాముఖ్యమైనవి. మన పిల్లలు భోజన బల్ల వద్ద మంచి పద్ధతులును ఉపయోగిస్తున్నారా లేదనేది ప్రాముఖ్యమైనది కాదు కాని పైన చెప్పబడిన విషయాలు ఎక్కువగా ప్రధానమైనవి; వారి యొక్క మోటుతనము, లేదా ఉత్సుకతను బట్టి వస్తువులను పగులగొట్టే అవకాశముకంటే వారు మన గూర్చి ఎక్కువగా ఆలోచించాలి.

అంటే "చిన్న విషయాల"ను గూర్చిన కోపము ఎల్లప్పుడు పాపము అని అది సూచించుట లేదు, "చిన్న విషయమని" మనము నిర్వచించే దాని విషయములో జాగ్రత్తగా ఉండవలెను. అవిధేయులుగా ఉండుట లేదా యితరులను గూర్చి అనాలోచనగా ఉండుటయనేది "చిన్న విషయము" కాదు.

*రెండవదిగా, సరియైన కోపము చెడ్డ చర్యకు దారితీయదు.* "కోపపడుడి గాని పాపము చేయకుడి" అనే ఆజ్ఞకు మనము లోబడియున్నామా లేదా అని పరిక్షీంచుకొనుటకైన మేలైన మార్గము, "నా కోపము నన్ను చెడ్డ క్రియ చేయునట్లుగా నడిపించినదా, అది నేను పాపము

చేయునట్లుగా చేసినదా?" అని మనకు మనముగా ప్రశ్నించుకొనుట. "నేను పాపము చేయుటకు కోపము నన్ను నడిపిస్తుందా?"

ఈ విషయములో మంచి తల్లిదండ్రులు కొన్నిసార్లు సందేహాలతో పీడింపబడుతుంటారు. వారు తమ పిల్లలపట్ల కోపపడి వారిని కసురుకోవచ్చు. తరువాత వారు దోషిగా భావిస్తూ చింతిస్తారు. కొన్నిసార్లు తల్లిదండ్రులు పిల్లలకు చేసింది ప్రమాధకరమైన, వెర్రితనమని, తప్పని, లేదా ఆలోచనలేనివారై జరిగిందని వారికి అర్థమయ్యేలా చెప్పడానికి వారికి సహాయపడుటకు కొన్నిసార్లు వారిపై కసురుకోవచ్చు. వారు కోపముగా ఉన్నప్పుడు తమ పిల్లలను శిక్షించినందుకు కొన్నిసార్లు తల్లిదండ్రులు చింతిస్తుంటారు. ఏది ఏమైనప్పటికి కోపమనేది నిజముగా అంత పెద్ద విషయము కాదు. అసలు శిక్ష అవసరమైనదా? తల్లిదండ్రుల శిక్ష సరియైనదైతే తల్లిదండ్రులు కోపముతో శిక్షణ అమలుపరచారా లేదాయనేది చిన్న విషయము.

తప్పు అగునట్లు తల్లి లేదా తండ్రి కోపముతో ఏమి చేసియుండును? ఇక్కడ ఒక ఉదాహరణ కలదు: దేవుని యొక్క నామమును వ్యర్థముగా ఉచ్చరించుట ఎప్పుడు కూడ సరియైనది కాదు, ఒక తల్లి లేదా తండ్రి శపించునంతగా, లేదా ప్రమాణము చేయునంతగా లేదా దేవుని యొక్క నామమును వ్యర్థముగా ఉచ్చరించునంతగా కోపపడినట్టయితే, అప్పుడు ఆ కోపము తను పాపము చేయులాగున నడిపించునదైయుండును.

ఉదాహరణకు, కోపములో ఒక తండ్రి ఏదైనా చేసిన తరువాత చింతించిన, తను చేసింది తప్పని గ్రహించినా, అటు తరువాత ఏంటి? అతడు పశ్చాతాపపడి క్షమాపణ కోరుకొనవలెను. తండ్రి లేదా తల్లి చేసిన తప్పు మరియు మారుమనస్సు కూడ పిల్లలకు బోధించే విషయాలలో కొంత విలువను కలిగియుంది. తల్లిదండ్రులు తమ తప్పులను అంగీకరించుట చిన్న పిల్లలు తప్పక గమనించవలెను, చూడవలెను. పిల్లలు తప్పుచేసినప్పుడు లేదా అపరాధములు చేసినప్పుడు ఏమి చేయవలెనో తల్లిదండ్రులు పిల్లలకు బోధించవలసిన అవసరముంది. తల్లిదండ్రులు తాము తప్పుచేసామని అంగీకరించుటను పిల్లలు మెచ్చుకొనుదురు.

*మూడవదిగా, సరియైన కోపమనేది త్వరగా మరచిపోబడును.* ఎఫెసీయులకు 4:26 "సూర్యుడు అస్తమించువరకు" మన కోపము నిలిచియుండరాదని చెప్పుచున్నది. ఇది భార్యభర్తల మధ్య మంచి సూత్రం. అదేవిధముగా, పిల్లలకు మరియు తల్లిదండ్రులకు మంచి నియమము. సమస్య ఏదైనప్పటికి, మనము దానిని గూర్చి జాగ్రత్త వహించవలెను. సమస్యకు విరుగుడు కనుగొనబడిన వెంటనే మనము కోపమును పూర్తిగా మరచిపోవలెను.

కొన్నిసార్లు, సాధుత్వము *గల* తల్లి లేదా తండ్రి కూడ కోపపడుదురు. అది పిల్లవాడు మంచి మరియు చెడుకు మధ్యగల తేడా అర్థము చేసుకొనగల వయస్సుగలవాడైయుండి కూడ దేవుని యొక్క చట్టమును మీరే సమయమై ఉండవచ్చు. బహుశ అతడు (పిల్లవాడు) కావాలని ఎవరినైనా గాయపరచవచ్చు, గౌరవములేకుండా తన తల్లితో మాట్లాడియుండుట, లేదా దొంగతనము చేసి, అబద్ధము ఆడుట లేదా మోసము చేయుటవంటివై యుండవచ్చు. చివరకు అతడు దైవ దూషణ చేసియుండవచ్చు లేదా తిరుగుబాటు చర్య ఏదైనా చేసియుండవచ్చు. ఇటువంటి సమయాలలో, అటువంటి విషయాలలో అతని ప్రవర్తన తల్లిదండ్రులకు చాలా ప్రాముఖ్యమైనదని పిల్లవాడు తప్పక గమనించవలసినవాడైయున్నాడు! అవిధేయుడై అమర్యాద, లేదా తిరుగుబాటు చేయు సందర్భాలలో, పిల్లవాని ప్రవర్తనను గూర్చి తీవ్రమైన వ్యతిరేకత

లేదా తిరస్కారమును వ్యక్తపరచడానికి తల్లి లేదా తండ్రికి పూర్తి హక్కు గలదు. తల్లి లేదా తండ్రి తన కోపము అధుపులో ఉంచుకొనగలినట్టయితే కోపమును కూడ చూపవచ్చును.

ఈ పరిస్థితులలో కోపపడు క్రైస్తవులైన తల్లి లేదా తండ్రి పిల్లవాడిని సరియైన క్రమశిక్షణతో సరిచేస్తూ సమస్యలతో సరియైన రీతిలో వ్యవహరించును. కోపమును చూపినవారై, లేదా వ్యతిరేకత, తిరస్కారమును కనుపరచువారైయుండి, శిక్షణను చెప్పి దానిని అమలు పరిచినవారైన తల్లి లేదా తండ్రి తరువాత – ప్రత్యేకముగా పిల్లవాడు ప్రక్కత్రోవ పడితే – పిల్లవాడిని క్షమించి ఇక దానిని గూర్చి మాట్లాడకుండ నుందురు. తరువాత, తల్లి లేదా తండ్రి తన పిల్లవాడిని షరతులు లేకుండా – ప్రేమించెదనని వానికి వాగ్దానము ఇచ్చెదరు. అదియే సరియైన కోపము: త్వరగా ముగిసిపోవు కోపము.

**ముగింపు**

మీ పిల్లలు ఎటువంటి ప్రజలు కావాలని కోరుకొనుచున్నారు? పైన వర్ణించబడిన లక్షణాలన్ని వారు కలిగియుండాలని కోరుకొనుచున్నారా? వారు బలవంతులుగా ఉండాలి కానీ సాధుత్వము కలిగియుండాలని కోరుకొనుచున్నారా? నియంత్రణ కలిగిన బలమును వ్యక్తపరచాలని కోరుకొనుచున్నారా? బలవంతులును అలాగే – దేవునికి, తల్లిదండ్రులకు, మరియు అధికారమునకు, ఇతరులకు లోబడాలని కోరుకొనుచున్నారా? వారు సరియైన సమయములలో సరియైన రీతిలో వారు తమ కోపమును వ్యక్తపరుచుట నేర్చుకోవాలనుకుంటున్నావా?

అట్టివారగునట్లు వారికి ఎలాగు సహాయపడగలవు? నీకు నీవుగా అటువంటి ప్రజగా ఉండుము. సాధుత్వము యొక్క మాదిరిని, అందజేస్తూ ఆ విధానములోనే నీ పిల్లలతో వ్యవహరించుము. అప్పుడు నీవు నీ పిల్లలు సాధుస్వభావముగలవారిగా ఉండుటకు నీవు వారికి సహాయపడుదువు.

---

సూచనలు

[1]గ్రీకు పదము అనేక రూపాలలో కనుగొనబడింది. అంతేకాక, *prautes*కు అదనముగా *Young's Analytical Concordance to the Bible*లో "సాత్వికమైన" లేదా "సాత్వికము" అనునవి *praotes, praos* మరియు *praus* అనే రూపంలో కనిపిస్తాయి. (Robert Young, *Young's Analytical Concordance to the Bible,* rev. and corr. [Nashville: Thomas Nelson Publishers, 1982], 652.) [2]Ibid. [3]మత్తయి 5:5; 11:29; 21:5; 1 కొరింథీయులకు 4:21; గలతీయులకు 5:23; 6:1; ఎఫెసీయులకు 4:2; కొలొస్సయులకు 3:12; 1 తిమోతి 6:11; 2 తిమోతి 2:25; యాకోబు 3:13; 3:4; 3:15. [4]William Barclay, *Flesh and Spirit: An Examination of Galatians 5:19-23* (Grand Rapids, Mich.: Baker Book House, 1962), 112. [5]Ibid, 112-14. [6]"యేసు క్రీస్తునందు నీతికరమైన కోపమును అలాగే క్షమించే ప్రేమ" ఉన్నవని Barclay చెప్పాడు. *Praus* గల వ్యక్తి మాత్రమే వర్తకమును చేయుచున్న వ్యాపారులను త్రోసివేసి ఆ దేవాలయమును శుభ్రము చేయగలడు అలాగే వ్యభిచారములో పట్టబడ్డ యూదులచే ఖండింపబడుచున్న స్త్రీని క్రీస్తు శిక్షించగలడు (Barclay, 120-21). మోషే మరొక ఉదాహరణ, సంఖ్యాకాండము 12:3 "మోషే భూమిమీదన్ను వారందరిలో మిక్కిలి సాత్వికుడు" అని చెప్పుతుంది. [7]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 401. [8]Barclay, 121. [9]Aristotle *Nichomachean Ethics 4.5.*